కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంది

- వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ
- నల్లగొండలో మాదిగ, ఉప కులాల ఆత్మీయ సమ్మేళనం

సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి దామోదర రాజనర్సింహ

నల్లగొండ రూరల్, నవంబర్ 23: సుప్రీం కోర్టు తీర్పునకు అనుగుణంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ తీసుకు రాబోతున్నామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు. శనివారం రాత్రి నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్‌జీ కళాశాల మైదానంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అధ్యక్షతన జరిగిన మాదిగ, దాని ఉప కులాల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వర్గీకరణ అంటే ఒకరి హక్కులు లాక్కోవడం కాదన్నారు. ఎస్సీ వర్గీకణ అమలుకు రేవంత్ సర్కార్ ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేసిందని, ఇప్పటికే వన్‌మెన్ కమిషన్ ఎస్సీల అభిప్రాయాలు సేకరిస్తుందని తెలిపారు. దళిత సంఘాలు, విద్యావంతులు వర్గీకరణపై డిసెంబర్ 14 లోగా తమ అభిప్రాయాన్ని తెలుపాలని సూచించారు. కమిషన్ ప్రభుత్వానికి నివేదిక అందించన వెంటనే వర్గీకరణను తీసుకోస్తామన్నారు. అంతకు ముందు మాట్లాడిన పలువురు ఎమ్మెల్యేలు ఎస్సీ వర్గీకరణకు మాలలు ఎందుకు వ్యతిరేకిస్తున్నారో చెప్పాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మందుల సామేల్, సత్యనారయణ, లక్షణ్ కుమార్, యాదయ్య, సంపత్ కుమార్, ప్రొఫెసర్ కాశీం, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నరేశ్, కొండెటి మల్లయ్య, ఏపూరి సోమన్న, రామనర్సయ్య, కత్తుల తులసీదాస్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలి

- డీఎస్ఓ వెంకటేశ్వర్లు

శాలిగౌరారం, నవంబర్ 23 : కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని డీఎస్ఓ వెంకటేశ్వర్లు ఆదేశించారు. శనివారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో ఉన్న కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు ముమ్మరంగా సాగుతున్నాయని, రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని చెప్పారు. ఆయన వెంట తాసీల్దార్ యాదగిరి, సివిల్‌సప్లయ్ డీటీ జ్యోతి, పీఏసీఎస్ సీఈఓ ఆంజనేయులుగౌడ్, ఏపీఎం జానకి, కర్నాటి శంకర్ ఉన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలి

- డెయిరీ డెలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి

కార్యక్రమంలో మాట్లాడుతున్న గుత్తా అమిత్‌రెడ్డి

రామగిరి, నవంబర్ 23 : నల్లగొండలోని సెయింట్ ఆల్ఫోన్స్‌లో చదివిన పూర్వ విద్యార్థులు ప్రస్తుతం దేశ, విదేశాల్లో ఉన్నత రంగాల్లో ఉన్నారని, ప్రస్తుత విద్యార్థులు కూడా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని రాష్ట్ర డెయిరీ డెలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి సూచించారు. నల్లగొండలోని సెయింట్ ఆల్ఫోన్స్ హైస్కూల్ డైమండ్ జూబ్లీ ఉత్సవాలు శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తిప్పర్తి మాజీ జడ్పీటీసీ పాశం రాంరెడ్డి, అర్బన్ చౌదరి, పాఠశాల ప్రిన్సిపాల్ హృదయ్‌కుమార్‌రెడ్డి, డాన్ బాస్కో విద్యా సంస్థల ఫాదర్ బాలశౌరిరెడ్డి, సినీ నటుడు విశాల్, సునీల్ కుమార్, సినిమా డైరెక్టర్ భానుప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

మత్స్యకారుల ఆర్థికాభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే వీరేశం

మూసీలో చేప పిల్లలు వదులుతున్న ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్, నవంబర్ 23 : మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని, వారి కోసం మూసీ ప్రాజెక్టులో 9 లక్షలకు పైగా చేప పిల్లలను విడుదల చేశామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని వల్లభాపురం గ్రామంలోని మూసీ ప్రాజెక్టులో శనివారం మత్స్యశాఖ అధికారులతో కలిసి చేప పిల్లలను వదిలారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు, మత్స్యశాఖ అడ్‌హక్ కమిటీ చైర్మన్ కనుకు వెంకటనారాయణ, ఎఫ్ఎంసీఎస్ మాజీ చైర్మన్లు అలువాల వెంకటస్వామి, సాదుల నర్సయ్య, మాజీ కార్యదర్శులు కొరివి యాదగిరి, మాద లక్ష్మీనారాయణ, మాజీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

- 25 తులాల బంగారం, రూ. 70వేలు ఎత్తుకెళ్లిన దొంగలు

చండూరు, నవంబర్ 23: తాళం వేసిన ఇంట్లో దొంగలు చొరబడి నగలు, నగదు ఎత్తుకెళ్లిన ఘటన చండూరు మున్సిపాలిటీలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చండూరుకు చెందిన మొగుదాల కవిత స్థానిక ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో నివాసముంటూ, కస్తాల రోడ్డు చౌరస్తాలో కిరాణం దుకాణం నిర్వహిస్తున్నది. శుక్రవారం ఉదయం ఇంటికి తాళం వేసి దుకాణానికి వచ్చింది. దొంగలు ఇంటి వెనుక భాగంలోని తలుపు తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించారు. వీరువాలోని 25 తులాల బంగారం, 50 తులాల వెండితో పాటు రూ. 70వేలను ఎత్తుకెళ్లారు. రాత్రి తిరిగి ఇంటికి వెళ్లిన కవిత తన ఇంట్లో చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించింది. ఎస్ఐ వెంకన్న ఇంటిని పరిశీలించారు. నల్లగొండ నుంచి క్లూస్ టీమ్‌ను రప్పించి ఆధారాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఇండియా సిమెంట్ మైనింగ్ ప్రాంతం పరిశీలన

దామరచర్ల, నవంబర్ 23: మండలంలోని ఇండియా సిమెంట్ పరిశ్రమ పరిధిలోని మైనింగ్ ఏరియాను నల్లగొండ మైనింగ్ ఆర్ఐ రవికుమార్ శనివారం పరిశీలించారు. కర్మాగారం లీజు పూర్తి అయినప్పటికీ అక్రమంగా మైనింగ్ నిర్వహిస్తున్నారని, అటవీభూముల్లో, పంట పొలాల వెంట మైనింగ్ చేస్తున్నారని స్థానిక రైతులు మైనింగ్, అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. దాంతో మైనింగ్ డిప్యూటీ డైరక్టర్ ఆదేశాల మేరకు మైనింగ్ ఆర్ఐతో పాటు సర్వేయర్ ఇందిర ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో సర్వేనిర్వహించాల్సి ఉంటుందని, డిజిటల్ డ్రోన్ ద్వారా సర్వేచేసేందుకు ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని వారు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

SSC మెమో పోయినది
మామిడి గోవర్ధన్, S/o. నాగయ్య, గ్రామం అనంతారం మండలం పెన్‌పహాడ్, సూర్యాపేట జిల్లా అను పేరుగల SSC మెమో అనంతారం నుండి పెన్‌పహాడ్ వెళ్తుండగా మార్గ మధ్యలో పోయినది దొరికిన వారు సంప్రదించగలరు.
9010797004

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | తొలుపులి : 9182777638

30లోగా డేటా నమోదు చేయాలి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ రూరల్,నవంబర్ 23 : గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ఈ నెల 30 లోగా డేటా నమోదు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శనివారం వివిధ అంశాలపై జిల్లా అధికారులు, మండల అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి వెయ్యి ఇండ్లకు నలుగురు డేటా ఎంట్రీ ఆపరేటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు, సంక్షేమ వసతి గృహాల్లో పరిశుభ్రమైన ఆహారం అందించాలని, కలుషిత ఆహారం వల్ల ఏ ఒక్కరూ ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆమె వెంట అదనపు కలెక్టర్ శ్రీనివాస్, హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్ ఉన్నారు.

క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయాలి

ఈశా గ్రామోత్సవం ద్వారా జిల్లాలోని మహిళలు, యువతలోని క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని మేకల అభినవ్ అవుట్ డోర్ స్టేడియంలో శనివారం గ్రామోత్సవంలో భాగంగా నిర్వహించిన వాలీబాల్, త్రోబాల్ పోటీలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. క్రీడా పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాణించి జిల్లాకు పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా క్రీడల, యువజన సర్వీసుల అధికారి సీహెచ్.విష్ణుమూర్తి, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, ప్రసాద్, ఏచూరి శైలజ, ఎస్‌జీఎఫ్ సెక్రటరి విమల, ఈశా ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మీడియా.. సమాజానికి అద్దం లాంటిది

నల్లగొండలో ప్రెస్‌క్లబ్‌ను ప్రారంభించి మాట్లాడుతున్న కలెక్టర్ త్రిపాఠి

నీలగిరి, నవంబర్ 23 : మీడియా సమాజానికి అద్దం లాంటిదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని రామగిరి చౌరస్తాలో ఏర్పాటు చేసిన జిల్లా ప్రెస్ క్లబ్‌ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో మంచితో పాటు కొన్ని లోపాలు ఉంటాయని, వాటిని తమ దృష్టికి తీసుకువస్తే జిల్లా యంత్రాంగం తరపున తగు చర్యలు తీసుకుంటామన్నారు. మీడియా పారదర్శకంగా, స్ఫూర్తితో పనిచేసి సమాజానికి మంచి చేసేందుకు కృషి చేయాలన్నారు. మీడియా ప్రతినిధుల సమస్యలతో పాటు ఇంటిస్థలాల సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు ఐక్యంగా ఉంటే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. అనంతరం ప్రెస్‌క్లబ్ లోగోను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కార్యవర్గం బాధ్యతలు చేపట్టింది. కార్యక్రమంలో సమాచార శాఖ ఏడీ వెంకటేశ్వర్లు, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, ట్రెజరర్ గుండాల యాదగిరి, కార్యవర్గ సభ్యులు, పాత్రికేయులు పాల్గొన్నారు.


కవులను సన్మానిస్తున్న విజయవిహార్ మేనేజర్

నాగార్జునసాగర్‌లో కవులు అందెశ్రీ, వెంకన్న

నందికొండ, నవంబర్ 23 : ప్రముఖ కవులు అందెశ్రీ, గోరటి వెంకన్న శనివారం నాగార్జునసాగర్‌ను సందర్శించారు. విజయ విహార్ హోటల్ మేనేజర్ మిట్టపల్లి శ్రీనివాస్ వీరికి స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. విజయవిహార్‌లో కాసేపు సేదతీరిన అనంతరం లాంచీలో శ్రీశైలానికి వెళ్లారు.

గ్రూప్-2 ఉచిత మోడల్ టెస్ట్‌కు దరఖాస్తులు

నల్లగొండ సిటీ నవంబరు 23: గ్రూప్-2 ఉచిత పుల్ లెంగ్త్ మాక్ టెస్ట్‌కు హాజరు కావడానికి ఆసక్తి ఉన్న మైనార్టీ యువత నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు ఫోన్ 9494345471,7981196060 నంబర్లను సంప్రదించాలని కోరారు.

జాతీయ స్థాయి చెస్ పోటీల్లో గౌతమి కళాశాల విద్యార్థి ప్రతిభ

రామగిరి, నవంబర్ 23: నల్లగొండలోని గౌతమి జూనియర్ కళాశాల విద్యార్థి బాసిత్ ఇమ్రోజ్ జాతీయ స్థాయి చెస్ పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రంగారెడ్డి తెలిపారు. శనివారం కళాశాలలో విద్యార్థిని అభినందించి మాట్లాడారు. కాగా ఈ నెల 19 నుంచి 21 వరకు వెస్ట్ బెంగాల్‌లోని కోల్‌కతాలో జరిగిన జాతీయ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ -19 బాలుర చెస్ పోటీల్లో మన రాష్ట్రం తరపున ఆడిన మహ్మద్ బాసిత్ ఇమ్రోజ్ ప్రతిభ కనబర్చి సిల్వర్ మెడల్ సాధించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ జిలా కార్యదర్శి కరుణాకర్‌రెడ్డి, విశ్వప్రసాలు పాల్గొన్నారు.

మాలలను ఐక్యం చేయడమే లక్ష్యం

- ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, నాగరాజు

అభివాదం చేస్తున్న నాయకులు

నల్లగొండ సిటీ, నవంబరు 23 : మాలలను ఐక్యం చేయడమే లక్ష్యంగా డిసెంబరు 1న హైదరాబాద్‌లో సింహగర్జన సభ నిర్వహించనున్నట్లు బెల్లంపల్లి, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు వినోద్, కేఆర్ నాగరాజులు అన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా డిసెంబరు 1న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాల ఉద్యోగస్తుల సింహగర్జన సభకు సన్నాహకంగా శనివారం జిల్లా కేంద్రంలోని ఇంద్రారెడ్డి ఫంక్షన్‌హాల్లో ఎస్సీ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో మాల ఉద్యోగుల ఆత్మీయ సన్నాహక సభ నిర్వహించారు. సభలో వారు పాల్గొని మాట్లాడుతూ మాలల సింహగర్జన సభ ఎవరికీ వ్యతిరేకం కాదని, మాలల ఆస్తిత్వం ఆత్మగౌరవం కోసమేనని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను తప్పకుండా పాటించి వర్గీకరణ చేస్తే మాలలు అడ్డుకోరన్నారు. ఇది కేవలం ఆర్ఎస్ఎస్ చేసే కుట్ర అని ఆరోపించారు. మాలలపై ఏపార్టీ కుట్ర చేసిన తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. సభలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ చెన్నయ్య, రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి రవి, మేక వెంకన్న, బూర్గుల వెంకటేశ్వర్లు, జిల్లా చైర్మన్ లకుమాల మధుబాబు, నాయకులు గాజుల పున్నయ్య, నర్సింహయ్య, చెన్న కేశవులు, గాజుల పున్నమ్మ, ధనలక్ష్మి, నాయకులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

మాట్లాడుతున్న ఎంజీయూ ప్రొఫెసర్ మధు

రామగిరి, నవంబర్ 23 : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎంజీయూ ఎంఎస్‌డబ్ల్యూ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎల్.మధు సూచించారు. చర్లపల్లిలోని డీవీఎం విద్యా శిక్షణ కళాశాలల్లో ఛాత్రోపాధ్యాయులకు మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నివారణపై శనివారం పోలీసుశాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తనలో భాగంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డీవీఎం బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ బి.నారాయణరెడ్డి, ఎంఈడీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బొడ్డుపల్లి రామకృష్ణ, డీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.శ్రీదేవి అధ్యాపకులు ఆర్.సత్యనారాయణ పలు అంశాలపై వివరించారు. కార్యక్రమంలో డీవీఎం విద్యాసంస్థల సూపరింటెండెంట్ చొల్లెటి శ్రీధరాచారి, అధ్యాపకులు మేడిపల్లి రవి, ఎం.వెంకటేశ్వర్లు, సరిత, సిబ్బంది పాల్గొన్నారు.

పచ్చల సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

పూజలు నిర్వహిస్తున్న భక్తులు, మాలధారులు

రామగిరి, నవంబర్ 23: నల్లగొండలోని పానగల్ పచ్చల సోమేశ్వరాలయంలో శనివారం కార్తీక మాసాన్ని పురస్కరించుకొని పరమేశ్వరుడికి అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు నవీన్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.

వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద కుటుంబ సభ్యులతో మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట(దేవరకొండ), నవంబర్ 23 : బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ శనివారం తన జన్మదినం సందర్భంగా కుటుంబ సమేతంగా తిరుమలకు వెళ్లి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు.

ఘనంగా రవీంద్రకుమార్ జన్మదిన వేడుకలు

చందంపేట(దేవరకొండ) : మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ జన్మదిన వేడుకలను శనివారం దేవరకొండ పట్టణంలో, చందంపేట మండలంలోని పోలేపల్లి స్టేజీ వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్థాలో బీఆర్ఎస్ నాయకులు కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : మండల కేంద్రంలో కేక్ కట్ చేసిన అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా కేసులో ఇద్దరి అరెస్ట్

మిర్యాలగూడ, నవంబర్ 23: పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం డీఎస్పీ రాజశేఖర్‌రాజు తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. దామరచర్ల మండలం బండావత్ తండాకు చెందిన బండావత్ సర్దార్ మండలంలోని తెల్లరేషన్ కార్డు దారుల నుంచి తక్కువ ధరకు 10 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేశాడు. వాటిని గత నెల 24న తెల్లవారుజామున మినీ గూడ్స్ ఆటోలో ఆంధ్రాకు తరలిస్తుండగా బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఆంధ్రాకు చెందిన కూలీ నాగుల్‌మీరా మృతి చెందాడు. ఈ కేసులో ఇప్పటికే పీడీఎస్ బియ్యం వ్యాపారులు మందపాటి నరసింహారావు, కల్లూరి లింగయ్యలను అరెస్ట్ చేయగా పరారీలో ఉన్న బండావత్ సర్దార్‌ను శనివారం అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ తెలిపారు. దాంతో పాటు వాడపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో పీడీఎస్ బియ్యం దందా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కారంపూడి మండలం, చిన్న కొడమిగుండ్ల గ్రామానికి చెందిన వల్లపు కామేశ్వర్‌రావు అశోక్ లేలాండ్ వాహనంలో 13 క్వింటాళ్ల బియ్యం తరలిస్తుండగా పట్టుకొని అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. బియ్యం తరలిస్తున్న మందపాటి నరసింహారావు, కల్లూరి లింగయ్యలపై 2015 నుంచి ఇప్పటివరకు వివిధ పోలీస్‌స్టేషన్లలో 15కు పైగా కేసులు నమోదు కావడంతో రౌడీషీట్ ఓపెన్ చేశామని పేర్కొన్నారు. ఆయన వెంట రూరల్ సీఐ వీరబాబు, వాడపల్లి ఎస్ఐ హరికృష్ణ ఉన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలపై నివేదిక అందించాలి

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ, నవంబర్ 23: పట్టణంలో నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రతి వారం తనకు నివేదిక అందించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశించారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్, పబ్లిక్ హెల్త్, నేషనల్ హైవే అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల విస్తరణ, ప్రధాన రహదారుల మరమ్మతు పనులు, లైటింగ్ ఏర్పాట్లపై నివేదిక అందించాలని ఆదేశించారు. పనుల్లో జాప్యం చేయవద్దని సూచించారు.

జిల్లాస్థాయి చెకుముకి పోటీలకు ఎస్‌పీఆర్ విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

మిర్యాలగూడ, నవంబర్ 23 : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో ఎస్‌పీఆర్ విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించి జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. మండల స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను శనివారం పాఠశాల ప్రిన్సిపాల్ కొనగంటి శ్రీనివాస్‌రెడ్డి, ఇన్‌చార్జి జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి, నాదెండ్ల అయ్యన్న అభినందించారు.

టైం స్కూల్ విద్యార్థులు

హాలియా : ఇటీవల నిర్వహించిన మండలస్థాయి చెకుముఖి పోటీల్లో స్థానిక టైం స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చి జిల్లాస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కత్తి కోటిరెడ్డి తెలిపారు. జిలాస్థాయికి ఎంపికైన జవ్వంత్, దీక్షిత్ కుమార్, సాయి భవజ్ఞలను శనివారం పాఠశాల డైరెక్టర్ మంద నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ అభినందించారు.

దేవరకొండ వాసికి డాక్టరేట్

దేరకొండరూరల్, నవంబర్23 : దేవరకొండకు చెందిన తూటుపల్లి రవికుమార్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. 'బాలలహక్కులు మీడియా కవరేజీ అంశంపై ఉస్మానియా ప్రొఫెసర్ పి.ఎల్ విశ్వేశ్వరరావు పర్యవేక్షణలో పరిశోధన చేసి పత్రాలను సమర్పించడంతో యూనివర్సిటీ ఆయనకు డాక్టరేట్ అందించింది. సమాజానికి దిక్సూచిగా ఉన్న మీడియా భవిష్యత్ తరానికి ప్రాధాన్యత ఇస్తుందనే విషయాన్ని తన పరిశోధనలో తెల్పినట్లు రవికుమార్ ఈ సందర్భంగా తెలిపారు.

హైదరాబాద్‌కు ఎక్స్‌ప్రెస్ బస్సులు పెంచాలని వినతి

మిర్యాలగూడటౌన్, నవంబర్23: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా మిర్యాలగూడ డిపో నుంచి హైదరాబాద్‌కు ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసులను పెంచాలని తెలంగాణ బీసీ కుల సంఘాల జేఏసీ నాయకులు శనివారం డిపో మేనేజర్ రామ్మోహన్ కు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమసంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు, నాయకులు పోనేటి శేఖర్ పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనుల రికార్డులు పరిశీలించాలి

కట్టంగూర్, నవంబర్ 23 : ఉపాధిహామీ పథకం సామాజిక తనిఖీలో భాగంగా గ్రామాల్లో కూలీల మస్టర్లు, రికార్డులను క్షుణంగా పరిశీలించాలని ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాష్‌రావు సూచించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 14వ సామాజిక తనిఖీలో భాగంగా శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఎస్ఆర్పీ రాఘవులు, ఏపీఓ రామ్మోహన్, ఈసీలు పాల్గొన్నారు.

డ్రాప్ రాబాల్ పోటీల్లో లయోలా విద్యార్థుల ప్రతిభ

చిట్యాల, నవంబర్ 23 : ఈ నెల 22న ఇబ్రహింపట్నంలో జరిగిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ డ్రాప్ రాబాల్ పోటీల్లో లొయోలా పాఠశాలకు చెందిన విద్యార్థులు బంగార